బీఆర్ఎస్ కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిన శ్రేణులు

కాప్రా: జిల్లాలోని గండి మైసమ్మ ప్రాంతంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కార్యకర్తలతో తరలి వెళ్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

మల్లాపూర్: జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి వెళ్లిన కార్పొరేటర్లు జె. ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి

ఉప్పల్: జిల్లా బీఆర్ఎస్ కార్యాలయం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

బోడుప్పల్ : బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణ ఆధ్వర్యంలో బోడుప్పల్ బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు.

నేడు మహిళా ఐటీఐ కళాశాల ప్రారంభం

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 9: ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి కొండాపూర్‌లో హిందుస్థాన్ ఎరోనాటికల్ లిమిటెడ్(హెచ్ఏఎల్) కంపెనీ ఆధ్వర్యంలో రూ.7 కోట్లతో ఐటీఐ మహిళా కళాశాలను నిర్మించారు. 3 ఎకరాల ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఐటీఐ కళాశాలను మంగళవారం మధ్యాహ్నం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించనున్నారు. కళాశాల ప్రారంభోత్సవం సందర్భంగా మున్సిపల్ వైస్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి(బీఆర్ఎస్), మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి(బీఆర్ఎస్), కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య, డీటీవో సత్యనారాయణ ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

కలెక్టరేట్‌లో ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీఆర్ఓ హరిప్రియ

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్ 9: ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ సూచించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి 76 ఫిర్యాదు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యం

శామీర్‌పేట, డిసెంబర్ 9: ప్రజా సమస్యల పరిష్కారంతోనే అభివృద్ధి సాధ్యమౌతుందని ఏఎంసీ చైర్మన్ నర్సింహులుయాదవ్ అన్నారు. ఆర్రాస్‌పల్లి గ్రామంలో రూ.10 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ చేశారు. మూడుచింతలపల్లి మండలానికి రూ.1 కోటి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నిధులు మంజూరయ్యాన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లలితనర్సింహ, మాజీ ఎంపీటీసీ హనుమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్.

మౌలిక వసతులు కల్పిస్తాం

వెంకటాపురం డివిజన్ సుభాష్‌నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణపనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబితాకిశోర్

మల్కాజిగిరి, డిసెంబర్ 9: ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తామని వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ అన్నారు. సోమవారం సుభాష్ నగర్‌లో రూ.18లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణపనులను కార్పొరేటర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ అరుణ్, ప్రభాకర్, మోసిన్, ఆనందరావు, విజయశేఖర్, రాజు, జమేదార్, తేజాబాయి, జనార్దన్, రమ తదితరులు పాల్గొన్నారు.

జంతు కుటుంబ నియంత్రణ కేంద్రం ప్రారంభం

ఘట్‌కేసర్,డిసెంబర్9:పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి సురేందర్‌రెడ్డినగర్‌లో మున్సిపాలిటీ సాధారణ నిధులతో నిర్మించిన జంతు కుటుంబ నియంత్రణ కేంద్రాన్ని సోమవారం పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కమిషనర్ వీరారెడ్డి,పశువైద్య అధికారి డాక్టర్ సుష్మ,కౌన్సిలర్లు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులు పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కీసర, డిసెంబర్ 9: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ప్రాథమిక హరిజనవాడలోని భవిత సెంటర్‌లో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శశిధర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో శశిధర్ మాట్లాడుతూ దివ్యాంగుల పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జ్యోత్స్న, భవిత సెంటర్ ఐఈఆర్‌పీ గ్రేసీ, మానిక పాల్గొన్నారు.

పటాన్‌చెరులో అదృశ్యం..మల్కాజిగిరిలో ప్రత్యక్షం

మల్కాజిగిరి,డిసెంబర్9: పటాన్‌చెరువులో అదృశ్యమైన వృద్ధుడు మల్కాజిగిరిలో ప్రత్యక్షం అయ్యా డు. 108అంబులెన్స్ సిబ్బంది తెలిపిన కథనం ప్రకారం.. మల్కాజిగిరి సర్కిల్ మల్లికార్జున్‌నగర్ రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వృద్ధుడు పడిఉన్నాడని స్థానికులు 108 అంబులెన్స్‌తో పాటు 100కు సమాచారం అందజేశారు. వెంటనే స్పందించిన 108సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి వృద్ధుడికి సపరిచర్యలుచేసి వివరాలు అడిగారు. నేను పటన్‌చెరువుకు చెందిన పురుషోత్తం అని చెబుతున్నాడు. అంతకంటే ఎక్కువ వివరాలు చెప్పలేకపోతున్నాడు. అనారోగ్యంతో ఉన్న వృద్ధుడిని 108లో గాంధీ దవాఖాను తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. పోలీసులు పూర్తి వివరాలు తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులు సంపదించాలని కోరారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 9: చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం... జాతీయ రహదారి ఎదులాబాద్ అండర్ పాస్ రోడ్డులో గతనెల 30న రాత్రి యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం వెంకర్యాల గ్రామానికి చెందిన తంబాలి నవీన్ కుమార్(25) అతని మిత్రుడు సాయి చరణ్‌లు కలిసి బైక్‌పై ఘట్‌కేసర్ వైపు వెళుతున్నారు. ఎదురుగా అతి వేగంగా వచ్చిన కారు వీరు ప్రయాణిస్తున్న బైక్‌ను ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళుతున్న నవీన్‌కుమార్, సాయిచరణ్‌కు తలకు గాయాలయ్యాయి.ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ తంబాల నవీన్ కుమార్ సోమవారం మృతి చెందాడు. మృతికి ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజేశ్ నిర్లక్ష్యమే కారణమన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం

కీసర, డిసెంబర్ 9: కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామికి సోమవారం గర్భాలయంలో ఘనంగా మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని వేదపండితులు నిర్వహించారు. శివభక్తులు అధిక సంఖ్యలో కీసరగుట్టకు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.

రేపు అగపే ఫెల్లోషిప్ క్రిస్మస్ వేడుకలు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 9: అగపే ఫెల్లోషిప్ క్రిస్మస్ వేడుకలు బుధవారం ఉదయం 10గంటలకు గౌతంనగర్ కమ్యునిటీహాల్‌లో నిర్వహిస్తున్నట్లు అగఫే ఫెల్లోషిప్ ఆర్గనైజేషన్ సభ్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కల్వరి బైబిల్ చర్చి రేవ్. డా. ఏ ఎమాన్యుల్ , స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, దీపక్ జాన్, ఎజెఖీల్ తదితరులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నేరేడ్‌మెట్, డిసెంబర్ 9: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పేర్కొన్నారు. ఇందిరానెహ్రూనగర్‌లో రైల్వేట్రాక్ ఇరువైపుల చెత్తాచెదారం చెట్టు కొమ్మలను తొలగించే పనులను జీహెచ్ఎంసీ అధికారి మంజుల, రైల్వే అధికారులతో కలిసి పరిశీలించారు.

అభివృద్ధి పనులు పూర్తి చేస్తాం

మేడ్చల్ కలెక్టరేట్, డిసెంబర్9: అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు శ్రీ రామ్ నగర్ కాలనీలో రూ. 5.40 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను సోమవారం చైర్మన్ ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

మల్కాజిగిరి, డిసెంబర్ 9: ఆశవర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని మల్కాజిగిరి మండల సీఐటీయూ కార్యదర్శి నర్సింగరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సోమవారం మల్కాజిగిరి చౌరస్తాలో ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆశవర్కర్లు ఆందోళన చేపట్టారు. అనంతరం తమ సమస్యలను పరిష్కరించడం లేదని ప్రభుత్వ దిష్టిబొమ్మను వారు దహనం చేశారు.

ఈ సందర్భంగా కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ ఆశవర్కర్ల జీతాలను పెంచాలని, కుష్ఠు, హెచ్ఐబీ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు అందిస్తున్న సేవలకుగాను ప్రభు త్వం అదనపు పారితోషికంతో పాటు పాత బకాయిలను వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆశవర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొండల్, సీపీఎం నాయకుడు కృపాసాగర్, కార్యదర్శి లక్ష్మణ్, సుజాత, నాగమణి, లక్ష్మి, వెంకటమ్మ, సుకృనాయక్, శంకర్ నాయక్, శ్రీను, రామునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీఐటీయూ నాయకులు,ఆశవర్కర్లు

టెన్త్ విద్యార్థులకు బయో టాలెంట్ టెస్ట్

మేడ్చల్, డిసెంబరు 9: మేడ్చల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం మండల స్థాయి బయోలాజికల్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో ఇంగ్లిషు మీడియం నుంచి జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన సోనాలి ప్రథమ స్థానం, జడ్పీహెచ్ఎస్ బాలుర విద్యార్థి రాహుల్ ద్వితీయ స్థానంలో నిలిచారు. తెలుగు మీడియం నుంచి జడ్పీహెచ్ఎస్ మునీరాబాద్ విద్యార్థి శివచందర్ మొదటి స్థానం, ఎస్‌కే అస్లాం ద్వితీయ స్థానంలో నిలిచారు.కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ మునీరాబాద్ హెచ్ఎం గోపాల్, టీబీఎస్టీ మండల అధ్యక్షుడు సంజీవ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శామీర్‌పేట: ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలను విద్యార్థులు శ్రద్ధగా నేర్చుకోవాలని బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తిరుమలేశ్ అన్నారు. తూంకుంట జడ్పీహెచ్ ఎస్‌లో సోమవారం బయోలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో ఇంగ్లిష్ మీడియంలో ప్రథమ స్థానంలో జడ్పీహెచ్ ఎస్ దేవరయాంజాల్ ఏ.జోష్ణవి, ద్వితీయ స్థానంలో జడ్పీహెచ్ఎస్ తూంకుంట ఏ. ప్రవళిక, తెలుగు మీడియంలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ పొన్నాల్ ఏ.హారిక, తూంకుంట జడ్పీహెచ్ఎస్ డి.అనుష్క, మూడుచింతలపల్లి మండల ఇంగ్లిష్ మీడియం విభాగంలో జడ్పీహెచ్ఎస్ కొల్తూర్ ప్రథమ కే.అర్చన, ద్వితీయ సానియా, తెలుగు మీడి యం కొల్తూర్ జడ్పీహెచ్ఎస్ ప్రథమ సత్యశ్రీ, ద్వితీయ స్థానంలో సోనీ విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యా యురాలు అన్న పూర్ణ, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌నాయక్, మండల కన్వీనర్ వనజ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలకు ప్రశంస పత్రాన్ని అందజేస్తున్న ఉపాధ్యాయులు.

పారిశుధ్యంపై అవగాహన

షాపు యజమానిని శాలువాతో సత్కరిస్తున్న శానిటేషన్ డీఈఈ ప్రశాంత్, సూపర్ వైజర్ సుదర్శన్, సిబ్బంది

కాప్రా, డిసెంబర్ 9: కాప్రాసర్కిల్‌లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం వినూత్న రీతిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. ముఖ్యంగా రోడ్లపక్కన వ్యాపారం చేసుకునే చిరు వ్యాపారులు, పాన్‌షాపులు, టిఫిన్ సెంటర్లు, జ్యూస్ బండ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, మిర్చీ బజ్జీలు, టీ అమ్మే దుకాణాల వద్ద చెత్తేవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయా ప్రాంతాల్లో మైకుల ద్వారా కస్టమర్లకు అవగాహన కలిగిస్తూ సర్కిల్ పరిధిలోని కాప్రా,ఏఎస్‌రావునగర్, ఈసీఐఎల్, హెచ్‌బీకాలనీ తదితర ప్రాంతా ల్లో సోమవారం శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బంది హెచ్చరికలు జారీ చేశారు. షాపుల యజమానులు డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలని, లేకపోతే రూ. వేయి నుంచి రూ.5వేల వరకు జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. ఆయా దుకాణాదారులు స్వచ్ఛందంగా పారిశుధ్యంపై అవగాహన కోసం మైకులను ఏర్పాటు చేయడంతో శానిటేషన్ డీఈఈ ప్రశాంత్, సూపర్‌వైజర్ సుదర్శన్, ఇతర సిబ్బంది శాలువాలతో సత్కరించారు.

బంద్ పాటించిన వ్యాపార, వాణిజ్య సంస్థలు

ఘట్‌కేసర్‌లో మూసివేసిన వాణిజ్య, వ్యాపార సంస్థలు

ఘట్‌కేసర్‌రూరల్, డిసెంబర్ 9: ఘట్‌కేసర్‌లో బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షకు మద్దతుగా ఘట్‌కేసర్‌లో వాణిజ్య, వ్యాపార సంస్థలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించాయి. ఘట్‌కేసర్ పట్టణంలో బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పట్టణ జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన రిలేనిరాహార దీక్షలు సోమవారం 9వ రోజుకు చేరింది. ప్రభుత్వం దిగి రాక పోవటంతో సోమవారం జేఏసీ బంద్ పిలుపునివ్వగా వాణిజ్య, వ్యాపార సంస్థలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు బంద్ పాటించి నిరసన తెలిపారు.ప్రభుత్వం స్పందించి వెంటనే బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

పిల్లలకు అన్నప్రాసన చేయిస్తున్న ఐసీడీఎస్ సీడీపీవో శారద

శామీర్‌పేట,డిసెంబర్9:పోషకాహారం లోపాన్ని అదిగమించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యవంతులు అవుతారని ఐసీడీఎస్ సీడీపీవో శారధ అన్నారు. విలేజ్ హెల్త్ శానిటేషన్ న్యూట్రేషన్ డే కార్యక్రమాన్ని శామీర్‌పేట అండన్‌వాడీ-3 కేంద్రం లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడు తూ గర్భిణులు,బాలింతలు,పిల్లలు, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రా ల్లో అందించే సేవలను వినియోగించుకోవాలని కోరారు. పౌష్టికాహారం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం 6నెలలు నిండిన చిన్నారులు, పిల్లలకు అన్నప్రాసన చేయించాలరు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, హెల్త్ పీహెచ్ఎన్ విజయకుమారి, అంగన్‌వాడీ టీచర్లు నిర్మళ, శకుంతల, రమాదేవి, పావని, భవానీ, తల్లులు, బాలింతలు, కిశోరబాలికలు పాల్గొన్నారు.

23 నుంచి కాలభైరవ జయంతి ఉత్సవాలు

ఉప్పల్, డిసెంబర్ 9: ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో నెలకొన్న స్వయంభు కాలభైరవ జయంతి ఉత్సవాలను ఈనెల 22, 23 తేదీల్లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు పూర్వపు హెచ్ఎండీఏ కమిషనర్ చిరంజీవులును కలిసి ఆహ్వాన పత్రం అందజేశారు.

కార్యక్రమంలో ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఆలయ సేవా సమితి సభ్యులు శివయ్య, వినోద్‌రెడ్డి, లక్ష్మణ్, ప్రభాకర్, ఉపేందర్, అర్చకులు కన్నయ్య పంతులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII ఆఫ్ 1951 క్రింద నెలకొల్పబడినది)
రంగారెడ్డి (వెస్ట్) శాఖ

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద నోటీసు

Ref.No. AFC/Sarfaesi Act Notice/Rule 8(6)/2024-25/ తేది: 09-12-2024

M/s. రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్, సర్వే నెం. 15, సూరారం (గ్రా), కుత్బుల్లాపూర్ (మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.

శ్రీ జొన్నల శివరామకృష్ణా రెడ్డి, తండ్రి: శ్రీ జె.సుబ్బారెడ్డి, నివాసం: ప్లాట్ నెం. 30, గ్రీన్ అవెన్యూ, నిజాంపేట్ రోడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500 072.

డియర్ సర్/మేడమ్,

విషయం: M/s. రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్ రుణ ఖాతాలో బకాయి మొత్తం చెల్లించుట కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) క్రింద తుది ప్రకటన.

రిఫరెన్స్: 1) రుణ ఖాతా నెం: 75863001 2) డిమాండ్ నోటీసు తేది: 31-12-2018 3) స్వాధీనతా ప్రకటన తేది: 09-08-2019

M/s. రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్ రుణ ఖాతాలో బకాయిలను తిరిగి చెల్లించనందువల్ల రుణ ఖాతా NPAగా ప్రకటించబడినది.

SARFAESI చట్టం, 2002లోని నిబంధనల క్రింద APSFC అధీకృత అధికారియగు దిగువ సంతకందారు 60 రోజులలోగా రుణ బకాయి మొత్తాన్ని మీరు తిరిగి చెల్లించాల్సిందిగా డిమాండ్ చేస్తూ పైన తెలిపిన రిఫరెన్స్ (2) క్రింద SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేశారు. పైన తెలిపిన రిఫరెన్స్ (2) క్రింద నోటీసు జారీ చేసినప్పటికీ రుణ బకాయి చెల్లించలేదు. అందువల్ల, దిగువ సంతకందారు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు మరియు పైన తెలిపిన రిఫరెన్స్ (3) క్రింద SARFAESI చట్టం, 2002లోని సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేశారు. పైన తెలిపిన రిఫరెన్స్ (3) క్రింద నోటీసు జారీ చేసినప్పటికీ కూడా రుణగ్రహీత/షూరిటీ రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు జారీ తేదీ నుండి 30 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పై రిఫరెన్స్ (2) క్రింద నోటీసులో తెలిపిన రుణ బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించనట్లయితే, SARFAESI చట్టం, 2002 మరియు SI(E) రూల్స్ 2002లోని నిబంధనల క్రింద క్యాప్షన్డ్ యూనిట్ రుణ ఖాతాలో రుణ బకాయి మొత్తాన్ని రాబట్టుకొనుటకు ఆస్తుల అమ్మకం కొరకు తదుపరి చర్యలను అధీకృత అధికారి చేపడతారని రుణగ్రహీత/షూరిటీ/హామీదారును హెచ్చరిస్తూ ఈ నోటీసు జారీ చేయడమైనది. కొల్లేటరల్ సెక్యూరిటీ ఆస్తుల రిజర్వు ధర మరియు బయానా దిగువ విధంగా ఉన్నవి: (రూ. లక్షలలో)

క్ర. సం.	ఆస్తి వివరణ	రిజర్వు ధర	బయానా మొత్తం
1	మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ (మం), సూరారం (గ్రా) వద్దగల సర్వే నెం. 29 ద్వారా కవర్ చేయబడిన D.No. 2-158 కలిగిన షెడ్‌తోసహా ఎ. 1-26 గుంటలు లేదా 7986 చ.గజాల విస్తీర్ణపు భూమిలో ఫ్రీహోల్డ్ ఇంటరెస్ట్, దానిపై నిర్మించిన/ నిర్మించబోయే భవనాలతో. **సరిహద్దులు:** ఉత్తరం: రోడ్, దక్షిణం: సర్వే నెం. 27, తూర్పు: రోడ్ మరియు పడమర: సర్వే నెం. 28.	782.60	111.80

అధీకృత అధికారి
(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ)
5-9-194, చిరాగ్ అలీ లేన్, P.B. No: 165, హైదరాబాద్-500 001
9866512501, 040-23201646, 23202550, 23202551, ఫ్యాక్స్: (040)-23202972
e-mail: rrw-general@tgsfc.in